# కథల వర్క్‌షాప్-3



## అనగనగా ఓ పట్టభద్రుడు!

ఇ. టి. రామారావు

కుర్చీలో అసహనంగా అటూ యిటూ కదిలాడు కమలాకరం! ప్యాంటు జేబులో నుండి హ్యాండ్‌కర్చీఫ్ తీసి ముఖానికి పట్టిన చెమటను తుడుచుకున్నాడు

"మొట్టమొదటిసారిగా యింటర్వ్యూకి వస్తున్నట్లు తనలో యీ టెన్షన్ ఏమిటి? ఇదివరకు ఎన్నిసార్లు యింటర్వ్యూలకి హాజరు కాలేదు! అయినా ఎప్పటికప్పుడు కొత్తే! ప్రతిసారీ యిలా నెర్వెస్‌నెస్ ఫీల్ అవటమే ఛీ ఛీ! అనుకున్నాడు మనసులో !"

ఇంతలో ప్యూన్ 'కమలాకరం' అంటూ కేక వేశాడు కమలాకరం కుర్చీలో నుండి లేచి సర్టిఫికేట్ల ఫైల్‌ను చేతిలో పట్టుకొని ప్యూన్ వెంట గదిలోకి నడిచాడు

'గుడ్ మార్నింగ్ సర్!' గదిలోకి ప్రవేశించగానే విష్ చేశాడు కమలాకరం వాళ్ల కూర్చోమని చెప్పగానే థాంక్స్ చెప్పి కుర్చీలో కూర్చున్నాడు అతని అప్లికేషన్ పరిశీలిస్తూ అడిగాడు ఒకాయన!

"మీరు డిగ్రీ పూర్తి చేసి ఐదేళ్లు పైగా అయింది ఇంకా ఉద్యోగం దొరకలేదా? ఏమిటి కారణం?"

"ఏమని సమాధానం చెప్పమంటారు సార్ అర్హతలను ప్రక్కకునెట్టి పైసలకు, పలుకుబడికి అధికారులు దాసోహం అంటున్నంత కాలం మాలాంటి ఎందరో నిరుద్యోగులుగా, నిర్భాగ్యులుగా మిగిలిపోతున్నారనే నిజం మీకు తెలియనిదా?" ఈ మాటలు కమలాకరం మనసులో అనుకున్నాడే కాని బయటకు అనలేదు అంటే జరిగేదేమిటో అతనికి అనుభవపూర్వకంగా తెలుసు ఇది తనకు ఆఖరి అవకాశం ఇక మీద ప్రభుత్వోద్యోగానికి తను అర్హుడుకాడు వయసు మీరిపోయిం-

ది ఆ విషయం దృష్టిలో పెట్టుకొని చాలా వినయంగా, నమ్రతగా సమాధానం చెప్పాడు కమలాకరం

“ప్రయత్న లోపం లేకుండా నా వంతు కృషి నేను చేస్తూనే వున్నాను సార్! కాకుంటే అదృష్టం యింకా కలిసి రాలేదు ఒక్క మాట సార్! ఇది నాకు చివరి అవకాశం దయచేసి యీ విషయం మీరు దృష్టిలో పెట్టుకుంటే కృతజ్ఞుడిని ”

కమలాకరం మాటలతో కమిటీ మెంబర్లు అతనివంక పరిశీలనగా చూశారు ఆ తర్వాత రెండు మూడు ప్రశ్నలు వేశారు చాలా వరకు కరక్టుగానే సమాధానం చెప్పాడు కమలాకరం సంతృప్తిగా బయటికి నడిచాడు సాయంత్రానికి రిజల్ట్సు చెప్పారు కమలాకరానికి ఉద్యోగం రాలేదు కాని వెయిటింగ్ లిస్ట్‌లో మొదటివాడుగా పెట్టారు.”

* * * * *

కమలాకరం తండ్రి రఘురామయ్య కొయ్య పని చేస్తూ వుంటాడు ఆయనకు ఇద్దరు మగపిల్లలు, ముగ్గురు ఆడపిల్లలు! కమలాకరం అందరిలోకి పెద్దవాడు తన శక్తికి మించిన పని అయినాకమలాకరం శ్రద్ధను, తెలివిని గ్రహించి డిగ్రీ చదివించాడు తండ్రి ఏదో ఉద్యోగం దొరికి కొడుకు సంసారాన్ని ఆదుకుంటాడనే ఆయన ఆశలు ఎండమావిగానే మిగిలిపోతున్నాయి డిగ్రీ పూర్తిచేసి అయిదేళ్లయినా ఏ ఉద్యోగం రాలేదు ఆయన ఆరోగ్యం కూడా ఈమధ్య క్షీణించింది కూతుళ్లు పెళ్లికి ఎదిగి కూర్చున్నారు మానసిక దిగులు ఆయన్ని మరింతగా కృంగదీసింది ఇదంతా గమనిస్తున్నాడు కమలాకరం అతను మనసులో ఎంతో మధనపడుతున్నాడు తండ్రి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ ఆర్థిక పరిస్థితులు అతనికి శాంతిని కరువు చేస్తున్నాయి “తను ఏదైనా చేయాలి ! ఇది తన తక్షణ కర్తవ్యం” అని మనసులో నిశ్చయించుకున్నాడు అప్పటికప్పుడు ఒక నిర్ణయం తీసుకున్నాడు

తండ్రి బాధ్యతను, వృత్తిని తన చేతుల్లోకి తీసుకున్నాడు కమలాకరం! ఇంటి ముందు భాగాన్ని ఒక షాపుగా తీర్చి దిద్దాడు నలుగురు పనివాళ్లను పెట్టుకున్నాడు పెద్ద పెద్ద షాపులకు, గవర్నమెంట్ ఆఫీసులకు తిరిగి ఫర్నిచర్ కోసం ఆర్డర్లు సంపాదించాడు తండ్రి పర్యవేక్షణలో ఆ పనిని ఎంతో నాణ్యతతో, సరైన టైంలో పూర్తి చేయించాడు కాలం గడిచే కొద్దీ చేతినిండా వర్క్, ఆర్డర్లు!

అతని షాపుకు మంచి పేరు వచ్చింది షాపును ఇంటి దగ్గర నుండి టౌన్ సెంటర్లోకి మార్చాడు పనివాళ్లను ఎక్కువ చేశాడు ఒక ప్రభుత్వ బ్యాంకుతో సంప్రదించి స్వయం ఉపాధి పథకం క్రింద పాతిక వేలు అప్పు తీసుకున్నాడు కొత్త యంత్రాలు కొన్నాడు పెద్ద పెద్ద వర్క్‌లు స్వీకరించాడు హోటల్ ఫర్నిచర్, స్కూల్ ఫర్నిచర్ ఆర్డర్స్‌తో క్షణం తీరిక లేకుండా గడుపుతున్నాడు కమలాకరం ఆర్నెల్లలో బ్యాంకుఅప్పు తీర్చేశాడు బజార్లో అద్దెకు తీసుకున్న స్థలాన్ని స్వంతానికి కొన్నాడు క్రమేణా కుటుంబం ఆర్థికంగా స్థిరపడింది ఒక చెల్లెలి పెళ్లి జరిపించాడు మిగిలిన ఇద్దరి చెల్లెళ్ల కోసం బ్యాంకులో డబ్బు జమ చేస్తున్నాడు ఇప్పుడతని షాపులో దాదాపు ఇరవై మంది వర్కర్లు, నలుగురు ఆఫీస్ స్టాఫ్ !

ఒకరోజు కమలాకరానికి రిజిస్టర్డ్ లెటర్ వచ్చింది ఎప్పుడో తను హాజరైన ఇంటర్వ్యూలో తనను సెలక్ట్ చేసినట్లు, వెంటనే వచ్చి ఉద్యోగంలో చేరమని వుంది అందులో ! కమలాకరం నవ్వుకున్నాడు “నిజంగా తనకి ఉద్యోగం అవసరమైననాడు అది లభించలేదు ఇప్పుడు తను బ్రతకటమే కాకుండా ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నాడు ! ప్రభుత్వోద్యోగంకోసంఆరాటపడుతూ కాలం వృధా చేయటం కంటే ఏదో ఒక ఉపాధిని కల్పించుకోవటం ఉత్తమం ” ●




జీవితంలోని ఉద్రిక్తతలు
మిమ్మల్ని మందగొడిగా
చేస్తున్నాయా?

జీవితం కష్టమైంది పనిలో ఉద్రిక్త త, ఇంట్లో సమస్యలు నీ శరీరానికి హాని కల్పించే విధంగా మనసును మలుస్తాయి దీనితో నిస్పృహతో కూడిన మందగొడితనం, నిర్‌వీర్యం, మానసికంగా, శారీరికంగా అలసట, నిస్సత్తువ సంక్రమిస్తాయి కాని ఇప్పుడు ఈ సమస్యలన్నిటికి గట్టి మందు ఉంది “వైద్యనాథ్- విటా-ఎక్స్” కేవలం రోజూ రెండు మాత్రలు వేసుకోండి మిమ్మల్ని చూసుకుని మీరే ఆశ్చర్యపడతారు




B/VITA/ 17

బైద్యనాథ్ విటా-ఎక్స్

మరీమరీ చురుకుదనానికీ-శక్తికీ.

అన్ని ప్రముఖ మందుల షాపులలో దొరుకుతుంది